పకడ్బందీగా ఏర్పాట్లు


పాడేరు అసెంబ్లీ ఆర్వో భావన వశిష్ట

పాడేరు: పాడేరు అసెంబ్లీ నియోజకర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట స్పష్టం చేశారు. ఓటర్లుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆమె 'సాక్షి'తో మాట్లాడారు.

పాడేరు నియోజకవర్గంలో మొత్తం ఎన్ని పోలింగ్ కేంద్రాలున్నాయి.

పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదు మండలంలో 318 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం.

◆ **ఎన్నికల నేపథ్యంలో వాహన రాకపోకలకు ఎలాంటి అనుమతులు ఉన్నాయి.**

ఎన్నికల నేపథ్యంలో పాడేరు–చోడవరం ఘాట్ రోడ్డులో భారీ వాహనాలకు 12 నుంచి 14వ తేదీ ఉదయం వరకు వాహనాలకు అనుమతి లేదు.

పోలింగ్ సామగ్రి తరలింపునకు చేపట్టిన చర్యలు ఏమిటి

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో 12వ తేదీన ఎన్నికల సామగ్రి,ఈవీఎంలు, వీవీ ప్యాడ్‌లు, ఇతర సామగ్రి అందించేందుకు ఏర్పాటు పూర్తి చేశాం. ఎన్నికల సిబ్బందికి సామగ్రి అందించేందుకు 23 కౌంటర్లు ఏర్పాటు చేశాం. నియోజకవర్గంలోని 318 పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షణ కోసం ఎక్కడిక్కడ మైక్రో పరిశీలకులను ఏర్పాటు చేశాం. 318 పోలింగ్ బూత్‌లకు సుమారు 1910 మంది సిబ్బందిని నియమించాం. ఎన్నికల విధులకు వచ్చిన అధికారులు, సిబ్బందికి ఆహార సదుపాయం ఏర్పాటు చేశాం.

నియోజకవర్గంలో పోలింగ్ సామగ్రి పంపిణీ ఎప్పుడు ప్రారంభమవుతుంది

ఎన్నికల సామగ్రి పంపిణీ ఆదివారం ఉదయం 6 గంట నుంచి ప్రారంభమవుతుంది. 12 గంటలక పూర్తి చేసే విధంగా అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేశాం. త్వరగా పంపిణీ చేయడం వలన దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుంది.

పోలింగ్ సామాగ్రి తరలించేందుకు ఎన్ని వాహనాలు వినియోగిస్తున్నారు.

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పోలింగ్ సామగ్రిని తరలించేందుకు ఆర్టీసీ బస్సులతో పాటు జీపులను వినియోగిస్తున్నాం. మొత్తంగా 57 జీపులు, 56 ఆర్టీసీ బస్సులను వినియోగిస్తున్నాం.

◆ **ఓటింగ్ శాతం పెంచేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు?**

పరిధిలో 2,48,387 మంది ఓటర్లు ఉన్నారు. ఈసారి అసెంబ్లీ పరిధిలో సుమారు 3000లకు పైగా పీవీటిజిలకు ఓటు హక్కు కల్పించాం. అన్ని చోట్ల ప్రశాంతంగా ఎన్నికల జరిగేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంది.

◆ **అసెంబ్లీ పరిధిలో హోమ్ ఓటింగ్ ఎలా జరిగింది?**

అసెంబ్లీ పరిధిలో హోం ఓటింగ్ సజావుగా పూర్తయింది. మొత్తం 66 మంది హోం ఓటింగ్ వినియోగించుకున్నారు.

◆ **అసెంబ్లీ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ఎంత మంది వినియోగించుకున్నారు?**

అసెంబ్లీ పరిధిలో మొత్తం 3003 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం


అరకు అసెంబ్లీ ఆర్వో అభిషేక్

అరకులోయ టౌన్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో ఎన్నికల ఏర్పాట్లుపై అరకులోయ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభిషేక్ 'సాక్షి'తో మాట్లాడారు.

అసెంబ్లీ పరిధిలో ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

అరకు అసెంబ్లీ పరిధిలోని ఆరు మండలాల్లో 304 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి, ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు. విద్యుత్ సౌకర్యంతో పాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు ఏర్పాటు చేశాం. 54 సెక్టార్ల పరిధిలో 1800 మంది పోలింగ్ సిబ్బందిని ఆదివారం ఉదయం పోలింగ్‌కు సంంధించి ఈవీఎం తదితర సామగ్రితో బస్సులు, జీపులు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలకు తరలిస్తాం. నియోజకవర్గంలో ఎటువంటి సమస్యాత్మక కేంద్రాలు లేవు. ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలో పోలీసు శాఖ ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశాం. పోలీసు ఎక్కడా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిసోంది.

◆ **ఓటింగ్ శాతం పెంచేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు?**

అరకు పరిధిలో 2,47,485 మంది ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో 70 శాతం ఓటింగ్ నమోదైంది. ఈసారి ఎన్నికల్లో 18వేల మంది పీవీటీజీలకు అల్లూరి జిల్లాలోని రంపచోడవరం, అరకు, పాడేరు పరిధిలో ఎపిక్‌లో తీసుకువచ్చాం. ఈ కారణంగా అరకు అసెంబ్లీ పరిధిలో సుమారు 4000 మంది పీవీటిజిలకు ఓటు హక్కు కల్పించాం

◆ **అసెంబ్లీ పరిధిలో హోమ్ ఓటింగ్ ఎలా జరిగింది?**

అరకు అసెంబ్లీ పరిధిలో హోం ఓటింగ్ సజావుగా పూర్తయింది. మొత్తం 46 మంది అర్హులు కాగా, ఇద్దరు మృతి చెందారు. 44 మంది హోం ఓటింగ్ వినియోగించుకున్నారు.

అసెంబ్లీ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ఎంత మంది వినియోగించుకున్నారు?

అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాటు చేశాం. మొత్తం 3017 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు.

అరకు అసెంబ్లీ పరిధిలో ఎన్ని రూట్లు, ఎన్ని వాహనాలు ఉపయోగిస్తున్నారు?

అరకు అసెంబ్లీ పరిధిలో 54 సెక్టార్లు పరిధిలో పోలిస్ శాఖ ఆదేశాల మేరకు అనుమతుల మేరకు వాహనాలు పంపిస్తున్నాం. 54 రూట్ అధికారులు, సెక్టార్ అధికారుల పర్యవేక్షణలో 100కు పైగా బస్సులు, జీపులు ఏర్పాటు చేశాం.

పెదబయలు మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని నాలుగు పోలింగ్ కేంద్రాలకు పోలిస్ సిబ్బంది సామగని జీపులో తరలిస్తామన్నారు,

పోలింగ్ సిబ్బందికి చేసిన ఏర్పాట్లు

నియోజకవర్గంలో కేటాయించిన పోలింగ్ సిబ్బందికి అరకులోయలోని కంఠభంసుగుడ, రవ్వలగుడ, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో భోజనాలు ఏర్పాటు చేశాం. శనివారం రాత్రి భోజన, వసతి ఏర్పాటు చేశాం. ఆదివారం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనాన్ని వారి వద్దకే అందిస్తాం. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నాం.

పోలింగ్‌కు సన్నద్ధం


రంపచోడవరం అసెంబ్లీ ఆర్వో ప్రశాంత్‌కుమార్

రంపచోడవరం: రంపచోడవరం నియోజకర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రంపచోడవరం అసెంబ్లీ పరిధిలోని 11 మండలాల్లో ఎన్నికల ఏర్పాట్లుపై ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

అసెంబ్లీ పరిధిలో ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 12వ తేదీ ఎన్నికల సామగ్రి ,ఈవీఎంలు, వీవీ ప్యాడ్‌లు, ఇతర సామగ్రి అందించేందుకు ఏర్పాటు పూర్తి చేశాం. ఎన్నికల సిబ్బందికి సామగ్రి అందించేందుకు 23 కౌంటర్లు ఏర్పాటు చేశాం. నియోజకవర్గంలోని 399 పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షణ కోసం ఎక్కిడిక్కడ మైక్రో పరిశీలకులను నియమించాం. పోలీసు శాఖ ఎక్కడా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిసోంది.ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు. విద్యుత్ సౌకర్యంతో పాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు ఏర్పాటు చేశాం.ఎన్నికల కోసం వాహనాలతో పాటు హెలికాప్టర్, బోట్‌ను కూడా వినియోగిస్తున్నట్లు తెలిపారు.

◆ **ఓటింగ్ శాతం పెంచేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు?**

పరిధిలో 2, 88,843 మంది ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో 75 శాతం పైగా ఓటింగ్ నమోదైంది. ఈసారి అసెంబ్లీ పరిధిలో సుమారు 1500 మంది పీవీటిజిలకు ఓటు హక్కు కల్పించాం.

◆ **అసెంబ్లీ పరిధిలో హోమ్ ఓటింగ్ ఎలా జరిగింది?**

అసెంబ్లీ పరిధిలో హోం ఓటింగ్ సజావుగా పూర్తయింది. మొత్తం 99 మంది అర్హులు కాగా, ఆరుగురు మృతి చెందారు. 96 మంది హోం ఓటింగ్ వినియోగించుకున్నారు.

◆ **అసెంబ్లీ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ఎంత మంది వినియోగించుకున్నారు?**

మండల కేంద్రంలోని కట్టుదిట్టంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాటు చేశాం. ఇందులో బాగంగా మొత్తం 3274 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు.

పోలింగ్ సామగ్రి పంపిణీ ఎప్పుడు ప్రారంభమవుతుంది

ఎన్నికల సామగ్రి ఉదయం 6 గంట నుంచి పంపిణీ ప్రారంభమవుతుంది. 12 గంటలకు పూర్తి చేసే విధంగా అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. 399 పోలింగ్ కేంద్రాలకు గాను 59 మంది సెక్టార్ అధికారులను, 73 మంది రూట్ అధికారులను ఏర్పాటు చేశాం .ఎన్నికల నేపథ్యంలో మారేడుమిల్లి–చింతూరు ఘాట్ రోడ్డులో భారీ వాహనాలకు 12 నుంచి 14వ తేదీ వరకు అనుమతి లేదు.

◆ **లోతట్టు ప్రాంతాల్లో ఈవీఎం తరలింపునకు ఎలాంటి చర్యలు చేపట్టారు**

గుర్తేడు ప్రాంతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల నుంచి పోలింగ్ ముగిసిన తరువాత ఈవీఎంలను హెలికాప్టర్ ద్వారా స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తాము. ఇప్పటికే హెలికాప్టర్ ట్రాయల్ రన్ పూర్తియింది.

◆ **పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు**

ఓటర్లుకు ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రంలో తాగునీరు. విద్యుత్ సౌకర్యంతో పాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు ఏర్పాటు చేశాం. ఎన్నికల సామగ్రి తరలింపులో హెలికాప్టర్, బోట్‌ను కూడా వినియోగిస్తున్నాం.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన


సీఆర్‌పీఎఫ్ సిబ్బంది

వై.రామవరం: మండల కేంద్రంలో సీఆర్‌పీఎఫ్ డీ–42 బెటాలియన్ పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా శనివారం పరిసరాలను పరిశుభ్రం చేశారు. బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం.ఎల్.నాయుడు ఆధ్వర్యంలో గ్రామంలో రహదారులకు ఇరువైపులా ఉన్న తుప్పలను, చెత్తను తొలగించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రి, పోలీసు స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు. స్థానిక బస్టాండు ఆవరణలో చెత్తను తొలగించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీఆర్‌పీఎఫ్ దళాలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


బొయితిలిలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ మాలన్న, నాయకులు


రామాలయం వీధిలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు


రేఖపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


కృష్ణవరంలో నృత్యాలు చేస్తున్న పార్టీ కార్యకర్తలు


రాజవొమ్మంగిలో ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు

చివరి రోజు.. ప్రచార హోరు


సోలభంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ హనుమంతరావు, నాయకులు


చింతూరులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ సవలం అమల, సర్పంచ్ కన్నారావు, నాయకులు


సీలేరులో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు


రంపచోడవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీదేవి

జి.మాడుగుల/సీలేరు/చింతపల్లి రూరల్: అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎన్నికల ప్రచారం శనివారంతో ఘనంగా ముగిసింది. పాడేరు నియోజకవర్గంలోని జి.మాడుగుల, సీలేరు, చింతపల్లి మండలాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం విస్తృతంగా పర్యటించారు.బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో పొందనున్న సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలోనే గిరిజన ప్రాంతాభివృద్ధి జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి కోట్లాది రూపాయలతో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీలు వంటి మౌలిక నదుపాయాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జి.మాడుగుల మండలంలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, మత్స్యరాస విజయ కుమారి, చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండంనాయుడు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ, సర్పంచ్‌లు ఐసరం హనుమంతరావు, కిముడు రాంబాబు, లసంగి మాలన్న, గంగరాజు, వెంకటేష్, మాలన్న, మాజీ ఎంపీటీసీ బ్రహ్మలింగం, మాజీ సర్పంచ్‌లు మత్స్యరాస ప్రసాదరాజు, తమర్భ రాంబాబు, నాయకులు పండన్న, సోమలింగం, కళ్యాణం, చంద్రపతి, చినమత్స్య కొండబాబు తదితరులు పాల్గొన్నారు. సీలేరు, దుప్పిలవాడలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీటీసీ సభ్యులు పిల్లా సాంబమూర్తి, సర్పంచ్ దుర్జో , నాయకులూ స్వర్ణలత , బలరాం, గణేష్ తదితరులు పాల్గొన్నారు. చింతపల్లి మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీటీసీ ధారలక్ష్మి, పార్టీ జిల్లా యువజన విభాగ కమిటీ కార్యదర్శి మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు. **రంపచోడవరం/ఎటపాక/వీఆర్ పురం/రాజవొమ్మంగి/చింతూరు/గంగవరం/కూనవరం/మోతుగూడెం:** రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, ఎటపాక, వీఆర్ పురం, రాజవొమ్మంగి, చింతూరు, గంగవరం, కూనవరం, మోతుగూడెం మండలాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకొని మరింత సంక్షేమం, అభివృద్ధి సాధిద్దామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. రంపచోడవరం మండలంలోని జరిగిన ప్రచారంలో ఎంపీపీ బందం శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు బచ్చల మంగయమ్మ, కుంజం వంశీ, వైస్ సర్పంచ్ కంగల కృష్ణమూర్తి, బొబ్బాశేఖర్, జగ్గమ్మ, రామారావు, మొట్టిదొర, రాజమ్మ, ఆదిలక్ష్మి, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, బాపన్నదొర తదితరులు పాల్గొన్నారు. ఎటపాక మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి,'సొసైటీ చైర్మన్ పసుపులేటి లక్ష్మణరావు, కన్వీనర్లు ప్రశాంత్, వాసు, కార్యదర్శులు రేవతి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వీఆర్ పురం మండలంలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సర్పంచ్ పిట్టా రామారావు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, నాయకులు గంగులు, శ్రీనివాస్, మురళి, కాంతారావు, వెంగళరావు, నరేష్, జయరాజ్, ఉమామహేశ్వరరావు, ముత్యాలరావు, సాయిరామ్, లక్ష్మణరావు, రంగారావు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి మండలంలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, శాంతకుమారి, కుశరాజు, వెంకటరమణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు

చింతూరు మండలంలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ సవలం అమల, సర్పంచ్ కారం కన్నారావు, కో–ఆప్షన్ మెంబర్ ఎండీ అక్బర్‌అలీ , వైస్ ఎంపీపీ యడమ అర్జున్, సర్పంచ్ సవలం సత్తిబాబు, ఉప సర్పంచ్ బాబూరావు, యూత్ కన్వీనర్ రాజు, మైనార్టీ సెల్ కన్వీనర్ జిక్రియా, మురళి, సాయిబాబు, శ్యామ్, నానాజీ, సత్యనారాయణ, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు. గంగవరం మండలంలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో పార్టీ మండల ఇన్‌చార్జి సీహెచ్.రఘునాథ్, జెడ్పీటీసీ బేబీరత్నం, ఎంపీపీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామతులసి, జిల్లా కార్యదర్శులు ఏడుకొండలు, దిండి బాబి, కో–అప్షన్ సభ్యుడు ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యులు వెంకటలక్ష్మి, పద్మావతి, కనకలక్ష్మి, సర్పంచ్‌లు కామరాజు దొర, కుంజంలక్ష్మి, రామలక్ష్మి , మరిడమ్మ, రమణమ్మ, లీలావతి, మహిళా అధ్యక్షురాలు శారపుపావని, ఉప సర్పంచ్ పరదా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కూనవరం మండలంలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు దీకొండ గంగాధర్‌రావు, అరవా వెంకట్రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గుజ్జాబాబు, వ్యవసాయ మండల కమిటీ చైర్మన్ ఇంటి పూర్ణానందం. సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, భరతమూర్తి, కె మోహన్‌రావు, ఉప సర్పంచ్ చామంతుల వెమ్మన్న, రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు. మోతుగూడెంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ ఆకేటి సీత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కాచవరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


దొరమామిడిలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు


గంగవరంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

లారీ బోల్తా: ట్రాఫిక్‌కు అంతరాయం


బోల్తా పడిన లారీ

చింతపల్లిరూరల్: మండలంలో లంబసింగి ఘాట్ రోడ్డులో లారీ బోల్తా పడింది.చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళ్తున్న లారీ బ్రెకులు ఫేయిలవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. సంఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. లారీ రోడ్డుకు మధ్యలో పడిపోవడం వల్ల రాకపోకలు నిలిచిపోయి, వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎట్టకేలకు ఎస్ఐ అరుణ్‌కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు యంత్రాల సాయంతో వాహనాన్ని పక్కకు తీయించి, ట్రాఫిక్ క్లియర్ చేశారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలి


పలు పార్టీల నాయకులకు సూచనలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

సీలేరు: ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎస్ఐ రామకృష్ణ శనివారం సమావేశం నిర్వహించారు. సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉపాధ్యాయుడికి అస్వస్థత : ఇంటికి తరలింపు


అస్వస్థతకు గురైన టీచర్ తమ్మన్నదొరకు సపర్యలు చేస్తున్న ఉపాధ్యాయులు

గంగవరం : సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహించేందుకు పాడేరు వెళ్తున్న గంగవరం మండలం జియ్యంపాలెం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు తమ్మన్నదొర తీవ్ర అనారోగ్యానికి గురై అస్వస్థతకు గురైయ్యాడు. పాడేరులో ఎన్నికల నిర్వహణ విధులకు సహచర ఉపాధ్యాయులతో కలసి కారులో పాడేరు వెళ్తుండగా మార్గ మధ్యలో అడ్డతీగల మండలం వీరభద్రాపురం సమీపంలో తీవ్రంగా ఫిట్స్ వచ్చి అపస్మారక స్థితికు చేరుకున్నారు. కారులో ఉన్న యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు సీహెచ్.రాంబాబు, నాయకులు కారం బొజ్జిదొర, రామచంద్రారెడ్డి తదితరులు తమ్మన్నదొరకు సేవలు అందించారు. విషయాన్ని యూటీఎఫ్ నాయకుడు కె.కృష్ణ పాడేరు ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ఉపాధ్యాయుడు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న పాడేరు ఆర్వో సానుకూలంగా స్పందించి ఆయనను తిరిగి ఇంటికి పంపించాలని సూచించడంతో యూటీఎఫ్ నాయకులు ఆ ఉపాధ్యాయుడికి అడ్డతీగల ఆస్పత్రిలో వైద్య సేవలు అందించి ఇంటికి పంపించారు.

సంతలో ప్రచారం

హుకుంపేట: మండల కేంద్రంలోని వారపు సంతలో శనివారం అన్ని పార్టీల ప్రచారం జోరందుకుంది. వివిధ పార్టీల అభ్యర్థులు ర్యాలీలు చేస్తు ప్రచారం నిర్వహించారు. దీంతో సంతలో సందడి వాతవరణం నెలకొంది.

సీపీఎం నేతల ప్రచారం


ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

అరకులోయ రూరల్: బస్కి పంచాయతీలో సీపీఎం నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అరకు పార్లమెంట్ అభ్యర్థి అప్పలనర్స, అసెంబ్లీ అభ్యర్థి శెట్టి గంగాధర్ స్వామికి మద్దతు ఇవ్వాలని కోరారు.